RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

మంగళవారం, 27 జనవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 04 | సంచిక 75


**మంచిమాట**

మనం ఆనందంగా ఉన్న సమయంలో
మనతో కలసి నవ్విన మనిషిని
మర్చిపోవచ్చు, కానీ కష్టకాలంలో
మనతో కలసి ఏడ్చిన మనిషిని మాత్రం
ఎప్పటికీ మర్చిపోకూడదు.

## మెదక్ కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ నేతృత్వంలో భారత 77 వ గణతంత్ర దినోత్సవ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ కలెక్టరేట్ జనవరి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సోమవారం రోజు 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ మెదక్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ నగేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠకులను, విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించిఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత గొప్ప రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని ,ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలకు కట్టుబడి, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావంతో జీవిస్తూ, ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమంలో డి. ర్ .ఓ భుజంగ రావు, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఆటోనగర్ ఆల్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ చేశారు





**మెదక్ జనవరి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** ఆటోనగర్ ఆల్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాన్ డియర్ షోరూం వెనుక గల వాళ్లకి కేటాయించిన స్థలంలో 77వ గణతంత్ర దినోత్సవం జండా ఆవిష్కరణ అధ్యక్షుడు ఎండి ఆసిఫ్ ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆటోనగర్లో తమ షాపుల ముందు వర్క్ చేయాలన్న రోడ్డుపైన కస్టమర్ల వెహికల్ ఉండడం వలన ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుందని మరియు యాక్సిడెంట్లు కూడా జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు అందుకే తమ కేటాయించిన జాన్ డియర్ షోరూం వెనుక గల స్థలంలో ఆల్ మెకానిక్స్ అసోసియేషన్ షాపులకు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మరియు ఎంపీ రఘునందన్ రావు కలెక్టర్ రాహుల్ రాజ్ చొరవ తీసుకొని ఈ స్థలాన్ని డెవలప్మెంట్ కు సహకరించాలని ఆల్ మెకానిక్స్ అసోసియేషన్ వారు కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఇలియాస్ ప్రధాన కార్యదర్శి హీరాలాల్ సంయుక్త కార్యదర్శి ఎస్కే ఎగ్బాల్ జాయింట్ సెక్రెటరీ ప్రవీణ్ సలహాదారులు ఇసాక్ సిద్ధిక్ సజావుద్దీన్ ధనరాజ్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు





**మెదక్ జనవరి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రోజు జిల్లా క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగప్రాయంగా అర్పించిన ఫలితంగా మనకు భారత రాజ్యాంగం లభించిందని తెలిపారు. భారతదేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు గణతంత్ర దినోత్సవం అత్యంత విశిష్టమైనదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. రాజ్యాంగ విలువలు, ఆశయాలకు లోబడి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని పిలుపునిచ్చారు. ఎలాంటి భేదాభిప్రాయాలు లేని సమానత్వ భారత నవసమాజం కోసం రాజ్యాంగం రచించబడిందని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, ప్రతి బాధితుడికి న్యాయం అందించినప్పుడే మన భారత రాజ్యాంగానికి సార్థకత ఉంటుందని అన్నారు. విధులను అంకితభావంతో నిర్వర్తించి ప్రజల మనసులు గెలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, రంగా నాయక్, సీఐలు, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, మహేష్,జగ్దీశ్వెలందర్,రాజశేఖర్ రెడ్డి ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన హవేలీ ఘన్పూర్ మండల బిజెపి అధ్యక్షుడు వదలపర్తి శ్రీనివాస్



**మెదక్. హవేలీ ఘన్పూర్ మండలం జనవరి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సోమవారం రోజు హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు వదులపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 77 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు వదలపర్తి శ్రీనివాస్ గాంధీ మరియు అంబేద్కర్ ఫోటోలకు పు లమాలవేసి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యెక్కల్దేవి శ్రీపాల్ వడ్లనవీన్ కుమార్ మండల ఉపాధ్యక్షుడు బిక్షపతి నాయక్ వాడి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ప్రభాకర్ బీజేవైఎం నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి బూత్ అధ్యక్షుడు వేణు తదితరులు పాల్గొన్నారు

## అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం: రాజ్యాంగ స్ఫూర్తితోనే సమన్యాయం సాధ్యం - మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్





**అమీన్‌పూర్ జనవరి : 26(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అమీన్‌పూర్ జిహెచ్ఎంసి వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. అమీన్?పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ మరియు అమీన్?పూర్ డివిజన్లలోని వివిధ కాలనీలు, సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ జనవరి 26న మనం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ముందుగా, గణతంత్ర దినోత్సవం సందర్భంగా మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గణతంత్ర దినోత్సవం భారతదేశ జాతీయ పండుగ. భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది. రాజ్యాంగం భారతదేశానికి అత్యున్నత చట్టం. మన రాజ్యాంగ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ మన రాజ్యాంగ పితామహుడు. మనం ఎల్లప్పుడూ మన రాజ్యాంగాన్ని గౌరవించాలి అని అన్నారు. గణతంత్ర దినోత్సవం మనకు ఐక్యత మరియు సమానత్వం యొక్క సందేశాన్ని ఇస్తుంది. నేను భారతీయుడిని అయినందుకు గర్వపడుతున్నాను మరియు నా దేశాన్ని నేను చాలా ప్రేమిస్తున్నాను అని అన్నారు. ముఖ్యంగా కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు పోషిస్తున్న పాత్రను ఆయన అభినందించారు. స్థానికులకు నిత్యం అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యంగా కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు పోషిస్తున్న పాత్రను ఆయన అభినందించారు. స్థానికులకు నిత్యం అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన సంఘాల సభ్యులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశ భక్తినినాదాలతోఅమీన్‌పూర్‌పరిసరప్రాంతాలు మారుమోగాయి.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాళ్దాస్ మల్లేష్ గౌడ్





**మెదక్ జనవరి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సోమవారం భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో మెదక్ జిల్లా అధ్యక్షులు వాళ్దాస్ రాధామల్లేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకం ఎగురవేసి బీజేపీ కుటుంబ సభ్యులకు నాయకులకు కార్యకర్తలకు అందరికీ 77వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి జనగామ ప్రబారి నందా రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీచీ రెడ్డి నల్లాల విజయ్ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సతీష్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు సోషల్ మీడియా కన్వీనర్ సంగీత మహిళా మోర్చా ప్రవళిక మాజీ అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్ జిల్లా నాయకులు శివ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు బీజేవైఎం నాయకులు బబ్లూ మనోజ్ వంశీ దినేష్ నరేందర్ ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ స్పీకర్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు యం . పద్మ దేవేందర్ రెడ్డి.





**మెదక్ జనవరి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిఒచారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్,మెదక్ పట్టణ నాయకులతో కలిసి గాంధీ, బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలవ ాలలు వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లా ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజే శారు. స్వతంత్ర ఉద్యమంలో మహనీయుల సేవలను,ప్రాణత్యాగాలను కొనియాడారు. స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువల హక్కుల పోరాటం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి.జగపతి కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,కో కన్వీనర్లు కృష్ణ గౌడ్,లింగారెడ్డి జుబేర్ అహ్మద్,మాజీ కౌన్సిలర్లు ఆర్కే.శ్రీనివాస్,వంజరి.జయరాజ్ భీమరి.కిషోర్,సోహెల్, చంద్రకళ, జ్యోతి,నాయకులు,కార్యకర్తలు తదితరులు

## కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జనవరి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు అందించిన కలెక్టరేట్ దంపతులు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు .విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలతో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా జిల్లా ప్రగతి పదంలో నడవాలని అందుకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధికారి రాజిరెడ్డి, క్యాంపు కార్యాలయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
- వివిధ ప్రభుత్వ పథకాల. శకటాలు ప్రదర్శన
- వివిధ పాఠశాల విద్యార్థినీ
- విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి







**మెదక్ జనవరి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ మైదానంలో 77 రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి కలెక్టరేట్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. మెదక్ నియోజక వర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎస్పీ డి. వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా పాలనాధికారి కలెక్టర్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం గణతంత్ర దేశముగా ఏర్పడి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా విచ్చేసిన స్వాతంత్ర సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా పౌరులకు, అధికారులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు నా నమస్కారాలు మరియు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగఫలంగా సిద్దించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని డాఎం బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో ప్రపంచంలోనే పెద్దదైన, గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించి 26-01-1950 రోజున మనకు అందించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలైన ఆ మహానీయులను గుర్తుచేసుకొనుట మన భాద్యత. అని గుర్తు చేశారు. తెలంగాణా రాష్ట్ర సాధనలో ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం పోరాడి అమరులైనారు, వారి త్యాగాలను ఈ రాష్ట్రము ఎప్పటికి మరువదు. సాధించిన ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని గౌరవ ప్రజా ప్రతినిధుల, అధికారుల, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాల అమలులో మెదక్ జిల్లా ఎప్పుడు ముందడుగులోనే ఉంటుందని తెలియజేయడానికి చాలా సంతోషిస్తున్నాను. అని అన్నారు . ఈ సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో జిల్లా ప్రగతిని, సంక్షేమ పథకాలను మీతో పంచుకోవడానికి సంతోషిస్తున్నాను. అని తెలిపారు. మహాలక్ష్మి ఆర్టీసీ మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 62 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 126 కోట్ల 57 లక్షల రూపాయల లబ్ది చేకూరింది. అని అన్నారు.

గృహజ్యోతిగృహజ్యోతి కార్యక్రమం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకుంటున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంది. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 28 వేల 811 మంది వినియోగదారులకు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 84 కోట్ల 58 లక్షల సబ్సిడి అందచేసింది. అన్నారు. రైతు భరోసారైతు భరోసా పథకం కింద ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున, వానాకాలం 2025-26 సంవత్సరమునకు గాను మొత్తం 2,62,043 మంది రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు జమ కావడం జరిగింది. ఈ పథకం ద్వారా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు సంవత్సరానికి ప్రతి ఎకరాకు 12000/- రూపాయల చొప్పున, అంటే ప్రతి సీజన్ కు 6000/- రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. అని తెలిపారు. రైతు రుణమాఫిదేశంలో ఎన్నడు జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. 2 లక్షల రూపాయలు వరకు ఏకకాలంలో ఋణ మాఫీ చేయడంతో రాష్ట్రం లోని రైతాంగం నేడు పండగ జరుపుకుంటుంది. మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 87 వేల 491 మంది రైతన్నలకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది అని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీరాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలుచేయడంతో పాటు, ఈ పథకం ద్వారా పేదలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 31 వేల 041 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం 85 కోట్ల 18 లక్షల 47 వేల రూపాయల ప్రభుత్వ ఖర్చుతో నెట్వర్క్ ఆస్పత్రులలో శస్త్ర చికిత్సలు చేయించబడినవి. అని వివరించారు. 500 రూపాయలకే వంట గ్యాస్ఈ పథకం లో భాగంగా ఇప్పటి వరకు 1,26,961 మంది లబ్దిదారులకు 4,68,195 గ్యాస్ సిలిండర్లు రూ. 500/- లకే సప్లై చేయడం జరిగింది మరియు దీనికి గాను ఇప్పటి వరకు 13.18 కోట్ల రూపాయలు సబ్సిసిడి క్రింద ప్రభుత్వం ఖర్చుచేసినది. తెలిపారు. ధాన్యం కొనుగోలు మరియు సన్నాలకు రూ. 500 బోనస్టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 902.84 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయటం జరిగింది. సన్న ధాన్యం 1,43,212.240 మెట్రిక్ టన్నులు 37,416 మంది రైతుల నుండి సేకరించటం జరిగింది. మరియు క్వింటాలుకు రూ. 500/-ప్రకారం బోనస్ కింద 32,193 రైతుల ఖాతాలలో 61.53 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమచేయటం జరిగింది. అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకంఈ పథకము కింద ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల సబ్సిడి పై రూ. 460.45 కోట్లతో మొదటి విడతలో (9209) ఇండ్లు మంజూరి చేయడం అయినది, ఇప్పటికే (6377) ఇండ్ల నిర్మాణ పనులు మొదలయ్యాయి, అందులో భాగంగా నిర్మాణ ప్రగతిని బట్టి (4796) మంది లబ్ది దారులకు వారి ఖాతాలలో రూ. 101.29 కోట్లు జమ చేయడం జరిగినది. చెప్పారు. ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఈ ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగుకు ఇప్పటి వరకు 371 మంది రైతులచే 1629 ఎకరాల విస్తీర్ణములో 457 లక్షల రూపాయల సబ్సిడీతో ఆయిల్ పామ్ తోటల సాగు చేపట్టడం జరిగినది. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా 476 మంది రైతులకు 1156 ఎకరాల విస్తీర్ణములో బిందు మరియు తుంపర సేద్య పరికరాలకు 381.64 లక్షల సబ్సిడీ అందించడం జరిగింది. వివరించారు. విద్యమెదక్ జిల్లా లోని రామాయంపేట్ మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సిషియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు 200 కోట్ల రూపాయలతో ప్రారంభించడం జరిగిందని తెలుపుటకు సంతోషిస్తున్నాను.

అని వెల్లడించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థజిల్లాలో చేయూత పింఛండ్ల పథకం ద్వారా 1 లక్ష 09 వేల 572 ? లబ్దిదారులకు 24 కోట్ల 52 లక్షల రూపాయలు పించనులు పంపిణి చేయడం జరిగింది. అని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజి ద్వారా 5 వేల 683 సంఘాలకు రూ. 564 కోట్ల 40 లక్షల ఋణాలు అందించడం జరిగింది. 2025-26 సంవత్సరములో 2023-24 మరియు 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి వడ్డీ లేని ఋణాలు వి ఎల్ ఆర్ క్రింద 10,574 సంఘాలకు గాను రూ. 21.68 కోట్ల వడ్డీ డబ్బులు మంజూరు చేయడం జరిగినది. అని తెలిపారు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మెదక్ జిల్లలో 1 లక్ష 94 వేల 322 మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరలు పంపిణీ చేయడం జరిగినది. అని తెలిపారు. మెప్మాఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 450 స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 57 కోట్ల 73 లక్షల రూపాయల రుణాన్ని మంజూరి చేయడం జరిగింది. 2023-24 మరియు 2024-25 సంవత్సరమునకు వడ్డీలేని రుణాల పంపకం ద్వారా 854 మహిళా సంఘాలకు 3 కోట్ల 9 లక్షల రూపాయల వడ్డీ డబ్బులు మంజూరి చేయడంజరిగింది. స్త్రీ నిధి పథకం ద్వారా ఇప్పటి వరకు 473 స్వయం సహాయక సంఘ సభ్యులకు 13 కోట్ల 48 లక్షల రూపాయలు ఋణాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరా మహిళా శక్తి" లో భాగంగా 2025-26 సంవత్సరములో నుండి ఇప్పటి వరకు 152 వ్యక్తిగత యూనిట్ల లక్ష్యం కు 5కోట్ల 38 లక్షల 70 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా జిల్లాలో 03 క్యాంటీన్ లు మహిళా సంఘాల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. రామాయంపేట్, నర్సాపూర్ మరియు తూప్రాన్ మునిసిపాలిటీలలో 18,480 ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణి చేయడం అలాగే అటవీ శాఖజిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా 37 లక్షల 10 వేల మొక్కలు నాటుట లక్ష్యం కాగా ఇప్పటివరకు 38 లక్షల 33 వేల మొక్కలు నాటడం జరిగింది. మత్స్య శాఖ2025-26 సంవత్సరానికి గాను 100% రాయితీ ఉచిత చేప పిల్లల పంపకం లో బాగముగా (913) చెరువులలో 345.54 లక్షల చేప పిల్లలు రూ. 358.168 లక్షల ఖర్చుతో విడుదల చేయడం జరిగినది. దీని వలన 15761 మంది మత్స్య కారులు ప్రత్యక్షముగా జీవనోపాదిని పొందుచున్నారు. సాగు నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖమధ్య తరహా ప్రాజెక్ట్ ఘనపూర్ ఆనకట్ట మధ్య తరహా ప్రాజెక్ట్, కొల్చారం మం. చిన్న ఘనాపూర్ దాని ఆనకట్ట ఎత్తు పెంచుటకై మరియు పునరుద్ధరణకై ప్రభుత్వము రూ. 4364.00 లక్షలు మంజూరు చేసినది మరియు వాటి పునరుద్ధరణ పనులు 57.28% పూర్తి అయినవి. ఎత్తు పెంచుట పనులు పురోగతిలో ఉన్నది. వీటీ ద్వార 21625 ఎకరాల నుండి 26625 ఎకరాల వరకు సాగులోకి వస్తాయి. వనదుర్గా ప్రాజెక్ట్ ఘన్పూర్ ఆనికట్ కెనాల్ సిస్టమ్, చిన్నఘన్పూర్ గ్రామం, కుల్చారం మం మెదక్ జిల్లాలో కాలువ బ్యాలెన్సునుల ఆధునికీకరణకై ప్రభుత్వము రూ. 5032.50 లక్షలు మంజూరు చేసినది మరియు వాటి పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. 56 శాతం పనులు పూర్తియైనవి. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీలు, మునిసిపాలిటీలు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మ కమైన అభివృద్ధి సాదించడం జరగిందని చెప్పడానికి ఆనందిస్తున్నాను. శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలిస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిపి తన ప్రసంగాన్ని ముగించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు ఎస్పీ మహేందర్ డిఎస్పి ప్రసన్నకుమార్ ఆయా శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వాణి నగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి





**అమీన్‌పూర్ జనవరి :26(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని వాణి నగర్ మరియు దాని పరిసర కాలనీల్లో వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శ్రీమతి పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్పన ఉపేందర్ రెడ్డి కాలనీ వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు:రాజ్యాంగ స్ఫూర్తి: బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగం వల్లే నేడు ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవం లభిస్తున్నాయని ఆమె గుర్తు చేశారు. కాలనీల అభివృద్ధి: వాణి నగర్ కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, గతంలో కౌన్సిలర్‌గా తాను చేసిన అభివృద్ధి పనులను కొనసాగిస్తూ, భవిష్యత్తులో కూడా కాలనీ వాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఐకమత్యం: కాలనీ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉంటూ, పరిసరాల పరిశుభ్రత మరియు సామాజిక బాధ్యతలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాణి నగర్ కాలనీ ప్రెసిడెంట్, సెక్రటరీ, కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జై భారత్ నినాదాలతో హోరెత్తించారు. చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసి పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసిన మైనంపల్లి రోహిత్ రావు.





**మెదక్ జనవరి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ1950 జనవరి 26 న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని అన్నారు. భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిన రాజనీతివేత్తలు, రాజకీయ నేతలు, వివిధ రంగాల నుంచి నామినేట్ చేసిన నిపుణులు కలిసి భారత రాజ్యాంగాన్ని చర్చలు, నిర్ణయాల ద్వారా రాశారని, 1946 నుంచి 1949 వరకూ మూడు సంవత్సరాల పాటు ఈ బృందం భారత పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేసి జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటూ వస్తున్నారన్నారు. ఎందరో త్యాగ ఫలితంగా ఫలించిన మన దేశం భవిష్యత్తును తీర్చిదిద్దుకొని అన్ని రంగాల్లో రాణించే విధంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు గౌడ్ మెదక్ పట్టణ అధ్యక్షుడు మందుల గంగాధర్ మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్, చంద్రపాల్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో వైభవంగా గణతంత్ర వేడుకలు: డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





**అమీన్‌పూర్ జనవరి : 26(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తి చాటుకున్నారు. అమీన్‌పూర్ డివిజన్ సర్కిల్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన ప్రధాన కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ తో కలిసి అమీన్?పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కూడా పాల్గొని మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పలు కీలక విషయాలను ప్రస్తావించారు: రాజ్యాంగ గొప్పతనం: భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లడానికి మన రాజ్యాంగమే మూలస్తంభమని ఆయన కొనియాడారు. పౌర బాధ్యత: హక్కులతో పాటు బాధ్యతలను విస్మరించకూడదని, ప్రతి పౌరుడు చట్టాలను గౌరవిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. జిహెచ్ఎంసి సేవలు: అమీన్‌పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని డివిజన్లను స్వచ్ఛంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ రోజని, అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛాయుత జీవనం గడుపుతున్నామ ని తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా ఉన్న వివిధ కాలనీల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోమాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు బాశేటీ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి,కొల్లూరు చంద్రకళ గోపాల్, మంజుల ప్రమోద్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, మున్నా,శశిధర్ రెడ్డి, రమేష్ యాదవ్, యూసుఫ్. జిహెచ్ఎంసి ఆఫీసర్స్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యూనుస్. సీనియర్ నాయకులు దాసు యాదవ్, కొల్లూరు యాదగిరి, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల ప్రతాప్ రెడ్డి, యాదగిరి. యువ నాయకులు తుమ్మల రుష్వంత్ రెడ్డి , జానకి వెంకటేష్ , శంకరయ్య, నరేందర్,జిహెచ్ఎంసి సిబ్బంది, మరియు వివిధ కాలనీల వాసులు పాల్గొన్నారు.

## చేగుంటలో శ్రీ వెంకటేశ్వర హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో రిపబ్లిక్ డే వేడుకలు

- త్రివర్ణ పథకాన్ని ఎగురవేసిన జనరల్ మేనేజర్ ఎస్ బాలసుబ్రమణ్యం



**చేగుంట జనవరి 26 మెదక్ టుడేన్యూస్**చేగుంట మండల కేంద్రంలో సోమవారం రోజున శ్రీ వెంకటేశ్వర హెచ్చరిస్ యూనిట్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన జనరల్ మేనేజర్ బాలసుబ్రమణ్యం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి దైవభక్తి కలిగి ఉండాలని దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదు బానిసత్వం నుంచి విముక్తి పొంది స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్న భారతీయులుగా మన బాధ్యతలను గుర్తించాలి అని వారన్నారు మన స్వతంత్రము 1947 ఆగస్టు 15వ తేదీన వచ్చినా కానీ 1950 జనవరి 26న అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజే రిపబ్లిక్ డే అని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ రవీందర్ మార్కెటింగ్ మేనేజర్ ప్రకాష్ హెచ్ ఆర్ మేనేజర్ సి నర్సింగరావు క్వాలిటీ మేనేజర్ రాజేష్ కుమార్ మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
మంగళవారం, 27 జనవరి 2026

# రామాయంపేట కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్.

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జొన్నల బాలకృష్ణ (బాలు)బిఆర్ఎస్ పార్టీలో చేరిక.**

**కండువా కప్పు పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి హరీష్.**

**రామాయంపేటలో మరోసారి గులాబీ జెండా ఎగరాలి**

**పార్టీ నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చాన.**

**మాజీ మంత్రి హరీష్ రావు**



**మెదక్.. రామాయంపేట టౌన్ మెదక్ జనవరి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి సమక్షంలో మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రామాయంపేట మున్సిపాలిటీ చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నల బాలు గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నరు.రామాయంపేట అభివృధి కోసం జొన్నల బాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో పార్టీలో చేరారు..ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతూ...రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగర వేస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు.. పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి,మాజీ మున్సిపల్ పల్లె జితేందర్ గౌడ్,మాజీ పిఏసిఎస్ చైర్మన్ బాదే. చంద్రం, నాయకులు పుట్టి.యాదగిరి, కన్నాపురం.కృష్ణ గౌడ్, ఉమా మహేశ్వర్,అస్మద్దీన్,బాసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మెదక్ పట్టణానికి 6 ఫ్రీజర్లు అందచేసినమాజీ డిప్యూటీ స్పీకర్

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి.**





**మెదక్ జనవరి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ పట్టణ ప్రజల సౌకర్యార్థం కోసం మాజీమంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సహకారంతో ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ లు 6 ఫ్రీజర్ లను అందజేశారు.ఇందులో ముస్లిం మైనార్టీలకు 2, క్రిస్టియన్ లకు 1, పట్టణంలోని ఇతర కులస్తులందరికీ 3 ఫ్రీజర్లను అంద చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్బంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. గతంలో ఎమ్మెల్యే ఉన్నప్పుడు మెదక్ మున్సిపల్ కు ఒక వైకుంఠ రథం,రెండు ఫ్రీజర్లు అందజేశానని గుర్తు చేశారు. ఫ్రీజర్ లు చెడిపోవడంతో మరమ్మతుకు నోచుకోక మూలన పడ్డాయి అన్నారు. ఫలితంగా మెదక్ పట్టణంలో ఎవరైనా చనిపోతే ఫ్రీజర్ దొరకని పరిస్థితి నెలకొందనీ చెప్పారు.పట్టణంలో ఫ్రీజర్లు దొరికాక ప్రజల ఇబ్బందులను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, తన్నీరు హరీష్ రావు దృష్టికి తీసుక వెల్లినట్లు చెప్పారు. వెంటనే స్పందించిన ఆయన మెదక్ పట్టణానికి 6 ఫ్రీజర్లు మంజూరు చేశారాని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఎవరైనా సరే అవసరం ఉన్నవాళ్లు ఫ్రీజర్లు తీసుకువెల్లి వినియోగించుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఈ పంపిణి ఎన్నికల ప్రయోజనం కోసం కాదు. ప్రజల ఇబ్బందులను గుర్తించి పంపిణి చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మండలాల వారిగా కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు కి మాజీ ఎమ్మెల్సీ వారు హుస్సేన్ కి పద్మ దేవేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లు వంజరి. జయరాజ్, సోహెల్,ఆర్కే శ్రీనివాస్,జ్యోతి కృష్ణ,నాయకులు సురేందర్ గౌడ్,జుబెర్ అహ్మద్, ఫాజిల్, షాకీర్,సాదిక్,సునీల్, సంతోష్,ఇమాదాద్, ఇస్మాయిల్, శ్రీనివాస్,ఓమర్ ఫరూక్,మధు, అమీర్,కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి భవనంలో వైభవంగా గణతంత్ర వేడుకలు: జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాకం మల్లేష్





**అమీన్‌పూర్ జనవరి : 26(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమీన్‌పూర్ పట్టణ, మండల యువజన పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. బీరంగూడ పరిధిలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ శ్రీ భావన ఋషి పద్మశాలి భవనం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ మాకం మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు కోకల శ్రీనివాస్, ఆదెల్లి రవీందర్, మాకం మల్లేష్ నేతృత్వంలో ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన స్ఫూర్తితో కుల బాంధవులందరూ ఐక్యంగా ఉంటూ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ వేడుకల్లో పద్మశాలి సంఘానికి చెందిన మూడు విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు:పట్టణ సంఘం: ప్రధాన కార్యదర్శి ఆనందపు మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట్ల యెల్లప్ప, మాజీ అధ్యక్షులు మసర ఆగమయ్య, ముఖ్య సలహాదారు గోనె లింగం, ఉపాధ్యక్షులు భామిని జోగినాథ్, బత్తుల కనకారావు, ముంద్రాతి సురేష్, చెన్న బాలకృష్ణ, సంబారి నాగరాజు, కందుగట్ల శ్రీనివాస్, మాకం బిక్షపతి, రాజ్ కుమార్.మండల సంఘం: ప్రధాన కార్యదర్శి చెన్న మోహన్, ఉపాధ్యక్షులు ఉడుత ఆనంద్ కుమార్, పొన్న ప్రభాకర్, వేముల మల్లేశం, నల్ల లింగయ్య, పాండురంగం, ఎనగందుల గంగాధర్, పట్నం కృష్ణ. యువజన సంఘం: అధ్యక్షులు గోప శ్రీ విష్ణు, మాజీ అధ్యక్షులు భోగ రఘు, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రశేఖర్, మాకం తరుణ్. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని, నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చేగుంట జనవరి 26 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలోలయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు లయన్ శంభుని శ్రీనివాస్ జండా ఆవిష్కరణ చేసి చిన్నారులకు పళ్ళు మిఠాయిలు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శంభుని శ్రీనివాస్, సెక్రెటరీ పులబోయిన నాగరాజు, జోన్ చైర్పర్సన్ ఆకుల సుఖేందర్ ఫాస్ట్ ప్రెసిడెంట్లు వంటరి రాంరెడ్డి, దాసోజు వీరబ్రహ్మం, బుర్కా నాగరాజు, క్లబ్ నెంబర్లు తొడుపునూరి నాగరాజు,గొట్టాల నరేష్, భోగరాజు, వార్డ్ మెంబర్లు రవి, సాయిబాబా విద్యార్థులు పాల్గొన్నారు

# పిజిఆర్ కాలనీని వెంటనే డివిజన్‌గా ప్రకటించాలి: లేదంటే సర్వపక్షాలతో కలిసి భారీ ఉద్యమం తప్పదు మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహాదేవరెడ్డి హెచ్చరిక



**అమీన్‌పూర్, జనవరి 26:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని పిజిఆర్ కాలనీ పరిసర ప్రాంతాలను కలిపి తక్షణమే నూతన డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మాజీ 5వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మహాదేవరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డివిజన్ల పునర్విభజనపై ప్రభుత్వానికి కీలక సూచనలు చేస్తూనే, ఘాటు హెచ్చరికలు జారీ చేశారు.గతంలో ప్రభుత్వం 18 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని ఒక డివిజన్‌గా ఏర్పాటు చేసిన దాఖలాలు ఉన్నాయని మహాదేవరెడ్డి గుర్తు చేశారు. అదే రీతిలో, ప్రస్తుతం జీహెచ్?ఎంసీ పరిధిలో ఉన్న 150 డివిజన్లను 300 వరకు పెంచడం సాధ్యమేనని, ఆ ప్రక్రియలో భాగంగా అమీన్‌పూర్‌లోని పిజిఆర్ కాలనీ, ఆర్?టిసి కాలనీ, వెదిరి కాలనీ మరియు మాదాపూర్ హిల్స్ కాలనీలను కలిపి కొత్త డివిజన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రాంతాల్లో సుమారు 20 నుంచి 25 వేల ఓట్ల జనాభా ఉందని, వారి ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు.పార్టీలకు అతీతంగా భారీ ధర్నా:ఈ డిమాండ్ కేవలం ఒక పార్టీకి సంబంధించింది కాదని, ఇది స్థానిక ప్రజల ఆత్మగౌరవ సమస్య అని ఆయన పేర్కొన్నారు."పిజిఆర్ కాలనీని డివిజన్?గా ప్రకటించకపోతే, పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులను, కాలనీ వాసులను ఏకం చేసి పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతాం" అని ఆయన స్పష్టం చేశారు.ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు గతంలో అమీన్?పూర్ సర్కిల్?లో నాలుగు డివిజన్లు ఉండాలని చేసిన ప్రతిపాదనను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం స్పందించని పక్షంలో తాడో పేడో తేల్చుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని, తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా మహాదేవరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ మద్దతు తెలిపారు..

# చేగుంట అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం




**చేగుంట జనవరి 26 మెదక్ టుడే న్యూస్** చేగుంట గ్రామ పాలకవర్గం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని కలసి చేగుంట అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు. వారు స్పందించి తప్పకుండా మంజూరు చేస్తాను అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, మంచి కట్ల వంశీ, తలారి లింగం, సాయిబాబా, కటిక రవి, ఆకుల సుఖేందర్, గ్రామస్తులు మహేష్ శ్రీనివాస్ శశికాంత్ గౌడ్ శ్రీనివాస్ పాల్గొనడం జరిగినది

# దేశభక్తి స్ఫూర్తితో గీతంలో 77వ గణతంత్ర వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు**

**-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**





**పటాన్ చెరు జనవరి: 26(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం (26 జనవరి 2026న) గాంధీ కూడలిలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా, దేశభక్తి స్ఫూర్తితో జరుపుకున్నారు. వందేమాతరం ఇతివృత్తంగా, ఆత్మనిర్భర్ భారత్ చొరవతో అనుసంధానించిన ఈ వేడుకలు, సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్య విలువలు, స్వావలంబన పట్ల జాతి నిబద్ధతను ప్రతిబింబించాయి.ఉదయం 9.00 గంటలకు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ నిర్మాణంలో విద్యా సంస్థల కీలక పాత్రను వివరిస్తూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. సాంకేతికత, ఆవిష్కరణలు, నిరంతర శ్రేష్ఠత ద్వారా దేశ నిర్మాణంలో విశ్వవిద్యాలయాలు పోషించే కీలక పాత్రను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తాము ఎంచుకున్న రంగాలలో ప్రపంచ స్థాయి ఫలితాలను సాధించడానికి దృష్టి కేంద్రీకరించి, పట్టుదలతో, నిబద్ధతతో ముందుకు సాగాలని ఆయన కోరారు.విశ్వవిద్యాలయ భద్రతా సిబ్బందితో పాటు ఎన్ సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కవాతు నిర్వహించారు. గీతం విద్యార్థి విభాగాలైన కళాకృతి, అన్వేష క్లబ్బుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఉత్సాహభరితమైన బిహు నృత్యం ఆహూతులను అలరించాయి. ఎన్ సీసీ, ఎన్ఎస్–ఎస్, భద్రతా సిబ్బందికి వారి అంకితభావ సేవకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.గీతం స్టూడెంట్ లైఫ్ నిర్వహించిన ఈ కార్యక్రమం తేనేటి విందుతో ముగిసింది. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, వారందరినీ ఐక్యంగా, దేశభక్తితో ఈ వేడుకలు ఏకం చేశాయి.

మెదక్ టుడే MEDAK TODAY RNI NO : TELTEL/2023/88524
మంగళవారం, 27 జనవరి 2026

# వడియారం ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు బహుమతులు ఇచ్చిన నోయల్ డేవిడ్ యూత్ సభ్యులు

**మీకు ఏ కష్టం వచ్చినా మేముంటాం అంటున్న యూత్ సభ్యులు**
**పాఠశాలకు రెండు సిసి కెమెరాలు పెట్టిస్తాం యూత్ సభ్యులు**





**చేగుంట జనవరి 26 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపబడినది ఈ సందర్భంగా నోయిల్ డేవిడ్ యూత్ ఆధ్వర్యంలో 115 మంది పిల్లలకు ప్యాడ్లు, పెన్నులు, ఫీల్లు అందజేశారు. అధ్యక్షుడు ధ్యానిల్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల అవసరాలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని, ఈ స్కూల్ కి రెండు సీసీ కెమెరాలు త్వరలో బిగ్ ఇస్తామని, వచ్చే ఆగస్టు 15 నాడు ఇంతకంటే ఘనంగా వేడుకలు నిర్వహించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు, టీచర్ వసంత, వార్డ్ మెంబర్ గయాసోద్దీన్, అమ్మ ఆత్మ కమిటీ మెంబర్స్, నోయిల్ డేవిడ్ యూత్ అధ్యక్షుడు పంపరి ధ్యానిల్, ఉప అధ్యక్షులు రాజపేట కృష్ణ, క్యాషియర్స్ పంపరి వెంకటేష్ శ్రీకర్, అడ్వైజర్ కర్రె వెంకటి, కమిటీ మెంబర్లు యాదగిరి, మధు, చింటూ, లక్కీ, చరణ్, బన్నీ, నోయల్, వెంకటేష్, తదితరులు పాల్గొనడం జరిగినది

# హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ ప్రద్యుత్ వాఘ్రేకు.. 'గవర్నర్స్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్-2025' పురస్కారం..



**హైదరాబాద్**కు చెందిన ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రద్యుత్ వాఘ్రేకు సోమవారం ప్రతిష్టాత్మకమైన 'గవర్నర్స్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్-2025' పురస్కారం లభించింది. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు. గ్రామీణ ఆరోగ్యం, వైద్య రంగంలో ఆయన చేసిన విశేష సేవలకు, దాతృత్వ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. రాజ్ భవన్?లో అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ప్రముఖులు పాల్గొన్నారు.
మహిళా సాధికారత, గిరిజన అభివృద్ధి, గ్రామీణ వైద్య సేవలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత వంటి ముఖ్యమైన రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఈ 'గవర్నర్ అవార్డులను' అందజేశారు. మాజీ కేంద్ర హోం కార్యదర్శి కె. పద్మనాభయ్య నేతృత్వంలోని ఉన్నత స్థాయి ఎంపిక కమిటీ ఈ నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించి.. అర్హులకే ఈ పురస్కారాలు దక్కేలా చూసింది.వైద్య వారసత్వం.. సేవా దృక్పథం..మహబూబ్‌నగర్‌లోని ఎస్.వి.ఎస్ (రాఘా) మెడికల్ కాలేజీలో పల్మనరీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్, హెడ్‌గా.. అలాగే జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్స్?లో సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్?గా సేవలు అందిస్తున్న డాక్టర్ ప్రద్యుత్ వాఘ్రే వైద్య వృత్తి పట్ల అంకితభావానికి ఒక నిదర్శనంగా నిలుస్తారు. ఆయన కునాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్?కు మేనేజింగ్ డైరెక్టర్?గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డాక్టర్ వాఘ్రేది గొప్ప వైద్య వారసత్వం ఉన్న కుటుంబం. ఆయన తాత లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ కైలాష్‌నాథ్ వాఘ్రే నిజాం నవాబుకు వ్యక్తిగత వైద్యుడిగా పనిచేశారు. అంతేకాకుండా.. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొట్టమొదటి మెడికల్ సర్వీసెస్ డైరెక్టరుగా.. గాంధీ మెడికల్ కాలేజీ అండ్ మెహదీ నవాజ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రి స్థాపనలో కీలక పాత్ర పోషించారు. తన పూర్వీకుల అడుగుజాడల్లో నడుస్తూ.. డాక్టర్ వాఘ్రే ఆ సేవా దృక్పథాన్ని కొనసాగిస్తున్నారు.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు.ఊపిరితిత్తుల వైద్య రంగంలో డాక్టర్ వాఘ్రే సాధించిన విజయాలు అసాధారణమైనవి. ఇప్పుడు అందుకున్న పురస్కారం మాత్రమే కాకుండా.. ఆయన ఖాతాలో మరెన్నో ప్రతిష్టాత్మక గౌరవాలు ఉన్నాయి. లండన్?కు చెందిన ప్రఖ్యాత 'రాయల్ కాలేజీ ఆఫ్ ఫిజీషియన్స్' (ఖీ=జూ) నుంచి ఫెలోషిప్ పొందిన తెలంగాణ తొలి పల్మనాలజిస్ట్‌గా ఆయన రికార్డు సృష్టించారు. ప్రపంచవ్యాప్తంగా వైద్యులకు ఇది అత్యున్నత గౌరవంగా భావిస్తారు. గత మూడు దశాబ్దాలుగా రీసెర్చ్ అండ్ వైద్య వృత్తిలో ఆయన చేసిన అద్భుతమైన కృషిని గుర్తించి.. రాయల్ కాలేజీ కౌన్సిల్ తన తాజా సమావేశంలో ఆయన పేరును ఖరారు చేసింది. లండన్‌లో జరిగిన ఒక ప్రత్యేక వేడుకలో ఆయన ఈ ఉన్నత స్థాయి వైద్యుల బృందంలో సభ్యునిగా చేరారు.అంతే కాకుండా.. భారత సాయుధ దళాలకు గౌరవ పల్మనాలజిస్ట్‌గా సేవలు అందిస్తున్న డాక్టర్ వాఘ్రే, వైద్య రంగంలో అనేక అంతర్జాతీయ సభ్యత్వాలను కలిగి ఉన్నారు. అమెరికన్ కాలేజ్ ఆఫ్ చెస్ట్ ఫిజీషియన్స్ ఫెలోగా, లండన్ రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ అసోసియేట్ మెంబర్?గా గుర్తింపు పొందారు. వీటితో పాటు బ్రిటీష్ థొరాసిక్ సొసైటీలో సభ్యత్వం , యూరోపియన్ రెస్పిరేటరీ సొసైటీలో ప్రతిష్టాత్మకమైన గోల్డ్ మెంబర్?షిప్?ను కూడా ఆయన దక్కించుకున్నారు. 2019లో కోల్?కతాలో జరిగిన 7వ ఈఈటీ-సీఆర్ఎస్ ఫ్యాకల్టీ బ్రాండింగ్ వేడుకలో ఆయనకు 'ఎక్సలెన్స్ ఇన్ రీసెర్చ్ అవార్డు' లభించింది.ఊపిరితిత్తుల వ్యాధులపై సరికొత్త పరిశోధనలు.వైద్య రంగంలో వస్తున్న సరికొత్త మార్పుల్లో డాక్టర్ వాఘ్రే ముందు వరుసలో ఉన్నారు. ముఖ్యంగా.. నయం చేయడం సాధ్యం కాని 'ఇడియోపతిక్ పల్మనరీ ఫైబ్రోసిస్' అనే ఊపిరితిత్తుల వ్యాధికి సంబంధించి ఆయన అద్భుతమైన పరిశోధనలు చేస్తున్నారు. సాధారణ చికిత్సలతో పాటు స్టెమ్ సెల్ థెరపీ (కణ చికిత్స)ని కలిపి అందించే విధానంపై ఆయన కృషి చేస్తున్నారు. అమెరికాలోని మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ వైద్యులతో కలిసి ఆయన చేస్తున్న ఈ పరిశోధనలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోగులలో కొత్త ఆశలు చిగురింపజేస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయి పరిశోధన వ్యాసాలు, వైద్య పాఠ్యపుస్తకాల రచనలు, విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించడం ద్వారా ఆయన వైద్య శాస్త్ర పురోభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్నారు.డాక్టర్ వాఘ్రే అటు బోధనలో.. ఇటు వైద్య సేవల్లో, సామాజిక సేవా కార్యక్రమాల్లో చూపిస్తున్న చొరవ అభినందనీయం. ముఖ్యంగా తెలంగాణలోని వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో ఆయన అందిస్తున్న సేవలు ఎంతో ప్రభావం చూపుతున్నాయి. ఇప్పుడు దక్కిన ఈ గవర్నర్ పురస్కారం ఆయన వ్యక్తిగత విజయాలను గౌరవించడమే కాకుండా.. నగర , గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న వైద్య సేవల వ్యత్యాసాన్ని తగ్గించడంలో అంకితభావం కలిగిన వైద్యుల పాత్ర ఎంత కీలకమో చాటి చెబుతోంది.ధాన్యం ఉత్పత్తిలో అగ్రస్థానం..
మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్?లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్?గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు.ఉద్యోగాల భర్తీ..భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ×ు×లను అడ్వాన్స్? టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్?గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు.మహిళలకు ప్రాధాన్యం...మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్?లు, ఆర్టీసీ అద్దె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు.హిల్ట్ పాలసీతో..తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్?లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు.అంతకుముందు, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్?లో నిర్వహించిన 77వ రిపబ్లిక్ డే వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు.అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్?కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# బొల్లారంలో మద్యం అక్రమ నిల్వలపై పోలీసుల మెరుపు దాడి: ఇద్దరి అరెస్ట్, రూ. 3 లక్షల విలువైన మద్యం సీజ్







జిన్నారం జనవరి :26(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
గణతంత్ర దినోత్సవం (డ్రై డే) సందర్భంగా మద్యం అమ్మకాలపై ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ధిక్కరిస్తూ, అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను బొల్లారం పోలీసులు అరెస్ట్ చేశారు. బొల్లారం ఇన్?స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో నిందితుల నుండి సుమారు 3 లక్షల రూపాయల విలువైన భారీ మద్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. అధిక ధరలకు విక్రయిస్తూ పట్టుబడ్డ నిందితులురిపబ్లిక్ డే కావడంతో మద్యం దుకాణాలు మూసివేసి ఉంటాయని, ఈ సమయంలో బెల్ట్ షాపుల ద్వారా అధిక ధరలకు మద్యం విక్రయించి సొమ్ము చేసుకోవాలని నిందితులు ముందుగానే పథకం వేశారు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న ఇన్?స్పెక్టర్ రవీందర్ రెడ్డి తన బృందంతో కలిసి మెరుపు దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారుసీజ్ చేసిన మద్యం వివరాలుదాడుల్లో పట్టుబడిన సంజయ్ మండల్, బంటారామ్ కృష్ణ వద్ద నుండి స్వాధీనం చేసుకున్న నిల్వల వివరాలు ఇలా ఉన్నాయి:సంజయ్ మండల్: ఇతని వద్ద నుండి మొత్తం 63 బాటిళ్ల మద్యం (21.840 ఎం.ఎల్.) సీజ్ చేశారు. దీని విలువ సుమారు రూ. 12,360/-.బంటారామ్ కృష్ణ: ఇతని వద్ద అత్యంత భారీ స్థాయిలో 1043 బాటిళ్ల మద్యం (251.19 లీటర్లు) పట్టుబడింది. దీని మార్కెట్ విలువ సుమారు రూ. 2,95,290/- ఉంటుందని పోలీసులు తెలిపారు. కఠిన చర్యలు తప్పవు - ఇన్?స్పెక్టర్ రవీందర్ నిబంధనలకు విరుద్ధంగా మద్యం నిల్వ ఉంచి అమ్ముతున్న ఇద్దరిపై కేసులు నమోదు చేసి రిమాండ్?కు తరలించినట్లు ఇన్?స్పెక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి, బ్లాక్ మార్కెట్?లో మద్యం విక్రయించే వారిపై మరియు బెల్ట్ షాపుల నిర్వాహకులపై నిరంతరం నిఘా ఉంటుందని, చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# చేగుంటలో గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ విగ్రహానికి గౌరవం లేకపోవడం ప్రజల్లో ఆగ్రహం

**చేగుంట జనవరి 26 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించబడినప్పటికీ, గ్రామంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అధికారులు కనీసం పూలమాలలు సమర్పించకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగించింది. విష్ణుమాట్లాడుతూ"మనము జరుపుకుంటున్న గణతంత్ర దినోత్సవాలు పండుగలో టౌన్?లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఎవ్వరూ లేకపోవడం సమాజానికి తీరని లోటు. రాజ్యాంగాన్ని రచించడానికి అంబేద్కర్ గారు రెండు సంవత్సరాలు, 11 నెలలు, 18 రోజులు నిరంతర శ్రమ చేశారు. 64 లక్షల రూపాయల ఖర్చుతో, నిద్రహారాలు మానేసి, తన స్వయాన సమస్యలను పక్కన పెట్టి రాజ్యాంగాన్ని రాసి ఇచ్చారు. ఈ రోజు మనం జరుపుకుంటున్న సంబరాలు ఆయన కృషి వల్లే సాధ్యమయ్యాయి. అయినా ఆయన విగ్రహానికి గౌరవం ఇవ్వకపోవడం సిగ్గుచేటు. ఇకనైనా అధికారులు స్పందించి



గణతంత్ర దినోత్సవాన్ని, రాజ్యాంగ దినోత్సవాన్ని అంబేద్కర్ విగ్రహం వద్దే జరపాలని కోరుతున్నాను" అని విష్ణు అన్నారు. స్థానికులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యాలు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. కులమత భేదాలు లేకుండా అందరికీ రిజర్వేషన్లు, సమానత్వం, ఆత్మగౌరవం అందించే రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహానికి గౌరవం ఇవ్వడం తప్పనిసరి అని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు.

# ఉచితంగా స్కూటర్లు, ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన లక్ష్యంలో భాగంగా దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం హుస్నాబాద్ మార్కెట్ యార్డు వేదికగా సైదాపూర్, చిగురుమామిడి మండలాలకు చెందిన దివ్యాంగులకు తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో వివిధ రకాల సహాయక ఉపకరణాలను ఆయన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 16 మంది అర్హులైన దివ్యాంగులకు సుమారు 15,12,000 రూపాయల విలువైన పరికరాలను అందజేశారు. ఇందులో భాగంగా 10 రెట్రోఫిటెడ్ మోటారైజ్డ్ వాహనాలు (స్కూటీలు), 4 బ్యాటరీతో నడిచే వీల్ చైర్స్, ఒక మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్, విద్యార్థుల కోసం ఒక టాబ్లెట్ పంపిణీ చేశారు. గత పదేళ్లుగా ఈ పరికరాల కోసం ఎదురుచూస్తున్న తమను గుర్తించి.. ప్రస్తుత ప్రభుత్వం ఆదుకోవడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. తమకు అందిన ఈ వాహనాలు కేవలం ప్రయాణానికే కాకుండా, స్వయం ఉపాధి పొందేందుకు.. ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎంతో దోహదపడతాయని వారు ధీమా వ్యక్తం చేశారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్?లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారని.. దాని కొనసాగింపుగా నియోజకవర్గ స్థాయిలో పంపిణీ చేపడుతున్నామని చెప్పారు. గత పాలనలో దివ్యాంగుల మొర ఆలకించేవారు లేరని.. కానీ తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలోని అర్హులైన దివ్యాంగులందరూ ఆన్?లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని..



ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, వైస్ చైర్మన్ రాజ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చొరవ వల్ల దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా తమ పనులను తామే చేసుకునే అవకాశం కలుగుతుందని స్థానిక నాయకులు కొనియాడారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..